నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

మంగళవారం 31 అక్టోబర్ 2023
TUESDAY, OCTOBER 31, 2023

VIKARABAD

పేజీలు : 12
PAGES



మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సమక్షంలో
బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన మద్దూర్ మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు

- అట్టడుగు వర్గాల అభ్యున్నతికి 'దళితబంధు'
- రైతు సంక్షేమానికి రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ వంటి పథకాలు
- కొండంత అండగా నిలుస్తున్న ఆసరా పింఛన్లు, ఇప్పటివరకు రూ.వెయ్యి కోట్లకుపైనే సాయం
- పేదింటి ఆడబిడ్డల పెండ్లిళ్లకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్
- కులవృత్తులకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు గొర్రెలు, చేపల పంపిణీ

దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాల అమలు

పేదల ప్రభుత్వంగా పేరొందిన బీఆర్‌ఎస్ పార్టీ



## సబ్బండ వర్ణాల

# సంక్షేమ సర్కార్

6వ పేజీలో..



సబ్బండ వర్ణాల సంక్షేమం కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నది. దేశంలో ఎక్కడా లేని విధంగా అన్నదాతలకు వెన్నుదన్నుగా నిలుస్తూ రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ వంటి పథకాలను అమలు చేయడంతో పాటు నిరంతర విద్యుత్తును సరఫరా చేస్తున్నది. వరుసగా రెండుసార్లు అధికారం చేపట్టిన బీఆర్‌ఎస్ పార్టీ.. ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందించడంతో పేదల ప్రభుత్వంగా పేరొందినది. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం దళితబంధు పథకాన్ని తీసుకొచ్చి భారీగా ఆర్థిక సాయం అందజేస్తున్నది. కులవృత్తులకు పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు గొల్ల, కురుమలకు గొర్రెల పంపిణీ, మత్స్యకారులకు చేపల పంపిణీ చేస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తున్నది. ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ డబ్బులను రెట్టింపు చేసి ఏ దిక్కూలేని వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, చేనేతలు తదితర పింఛన్‌దారులకు సీఎం కేసీఆర్ పెద్ద దిక్కులా నిలుస్తున్నారు. ఇప్పటివరకు జిల్లాకు రూ.వెయ్యి కోట్లకుపైనే సాయం అందింది. పేదింటి ఆడబిడ్డల పెండ్లిళ్లకు ఆర్థికంగా సాయమందించేందుకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేస్తూ పేదలకు సీఎం కేసీఆర్ పెద్దన్నలా సాయం అందిస్తున్నారు. ప్రభుత్వ పథకాలు, ప్రస్తుత మ్యానిఫెస్టోపై వికారాబాద్ జిల్లావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

– వికారాబాద్, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ)





# చేరికల హోరు

### కాంగ్రెస్‌లో కాసులతో.. బీఆర్‌ఎస్‌లో స్వచ్ఛందంగా చేరికలు

గులాబీ పార్టీకే జైకొడుతున్న ప్రతి పల్లెజనం

జీర్ణించుకోలేక కాంగ్రెస్ కొనుగోళ్ల వ్యాపారం.. అమ్ముడుపోయే వాళ్లు ఓసారి ఆలోచించండి.. ఎవరితో మనుగడ సాధ్యమో గుర్తించండి

మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి

7

కొడంగల్ పట్టణంలో మంత్రి, ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లోకి భారీగా చేరికలు

'బీఆర్‌ఎస్ పార్టీలోకి నిత్యం చేరికల జోరు కొనసాగుతున్నది.. ఏ పల్లెకెళ్లినా గులాబీ పార్టీకే జనం జైకొడుతున్నారు..' అని మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం కొడంగల్ పట్టణంలో మద్దూర్ మండలం చెన్నారెడ్డిపల్లి, మల్‌రెడ్డిపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ శ్రేణులు మంత్రి, ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సమక్షంలో భారీగా చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌కు లభిస్తున్న ప్రజల సంపూర్ణ మద్దతును జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను కొనుగోలు చేయాలని యత్నిస్తున్నారని ఆరోపించారు. అమ్ముడుపోయే వాళ్లు ఆలోచించాలని, ఎవరితో అభివృద్ధి సాధ్యమో ఆలోచించాల్సిన అవసరం ఉన్నదన్నారు.

– కొడంగల్, అక్టోబర్ 30

# బీఆర్‌ఎస్‌కు బీసీల సంపూర్ణ మద్దతు

తాండూరులో బీఆర్‌ఎస్ తరఫున ప్రచారం చేస్తా : బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి



తాండూరు, అక్టోబర్ 30 : బీఆర్‌ఎస్‌కు బీసీల సంపూర్ణ మద్దతు ఉంటుందని, తాండూరులో బీఆర్‌ఎస్ తరఫున ప్రచారం చేస్తానని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య చెప్పినట్లు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్‌లో బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యను ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి కలిశారు. తాండూరును అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నావని, నీలాంటి యువతరం సమాజానికి కావాలని ఆర్.కృష్ణయ్య ఎమ్మెల్యేను ప్రశంసించారు. ఎక్కడా లేనివిధంగా తాండూరులో రూ.2కోట్లతో బీసీ భవనాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు. నియోజకవర్గంలో బీసీల ఓట్లు అధికంగా ఉన్నాయని, ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా తాండూరులో రోహిత్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలువడం ఖాయమని తెలిపారు. పార్టీలకు అతీతంగా బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య రోహిత్‌రెడ్డి సేవలను గుర్తించి ఆశీర్వదించడం తాండూరు రాజకీయంలో చర్చనీయాంశంగా మారింది. స్థానిక బీసీ సంఘం నాయకుడు కందుకూరి రాజ్‌కుమార్‌తో పాటు బీసీ సంఘం ప్రతినిధులు త్వరలో తాండూరులో రోహిత్‌రెడ్డి గెలుపు కోసం ప్రచారం ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. పార్టీలు, కులమతాలకు అతీతంగా తమకు మద్దతు ప్రకటిస్తూ ఆశీర్వదిస్తున్న బీసీ సంఘం నేతలు, ప్రజలకు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ గెలుపునకు తాండూరు నియోజకవర్గ ప్రజలందరూ సహకరించాలని కోరారు.